# క్రైస్తవ యువజనులు

## 521 ఉత్సవ గానము

రా -యమునా కళ్యాణి తా-చతురశ్ర ఏక

యేసుతో ఠీవిగాను పోదమా! అడ్డుగా వచ్చు వైరి గెల్వను - యుద్ధనాదంబుతో బోదము ॥యేసుతో॥

1. రారాజు సైన్యమందు చేరను - ఆ రాజు దివ్య సేవచేయను = యేసు రాజు ముందుగా ధ్వజము బట్టి నడువగా - యేసుతో ఠీవిగాను వెడలను ॥యేసుతో॥
2. విశ్వాస కవచమును ధరించుచు - ఆ రాజు నాజ్ఞ మదిని నిల్పుచు = అనుదినంబు శక్తిని బొందుచున్నవారమై - యేసుతో ఠీవిగాను వెడలను ॥యేసుతో॥
3. శోధనలు మనల చుట్టివచ్చినా - సాతాను అంబులెన్ని తగిలినా = భయములేదు మనకిక ప్రభువు చెంత నుందుము - యేసుతో ఠీవిగాను వెడలను ॥యేసుతో॥
4. ఓ యువతి యువకులారా చేరుడి - శ్రీ యేసురాజు వార్త చాటుడి = లోకమంత యేకమై యేసునాధు గొల్వను - సాధనంబెవరు నీవు నేనెగా ॥యేసుతో॥

-ఏ. సి. కిన్సింగర్

- పి.డి. శుభామణి

## 522 మేలుకొలుపు

రా -భూపాలము తా-ఆట

మేలుకొని యిక లేచి యేసుని -మేలులన్ వేనోళ్ల బాడరే = బాలబాలికలారా చాలా పాడరే - వేలపాడరే ॥మేలు॥

1. పక్షి గణములు కూడి దేవుని - ప్రేమ నెల్లను పొగడుచున్నవి = బాపహరుడగు క్రీస్తు చెంతకు - పారుమా - రక్షణ కోరుమా ॥మేలు॥



2. అరుణరాగము వెల్లి విరిసెను - ఆకసంబున - జుక్కలణగెను = తరుణ ముననే లేచి దేవుని కెఱగుమా - దీవెన కరుగుమా ॥మేలు॥
3. తెల్లవారెను లోకమెల్లను - తెలివిగొని ముమ్ముందు దేవుని = తల్లి దండ్రియు - గురుడవీవని దలచుచూ - తగధ్యానించుమా ॥మేలు॥
4. జగములెల్లను జంతుజాలము - ల గణితంబగు జీవులెల్లను = సొగసున న్వేనోళ్ల బొగడుట జూడుమా - నీవును పాడుమా ॥మేలు॥
5. నీతి భాస్కరుడుదయమాయెను - నూతనోజ్జీవన మొసంగను = సతత మాతని దాపున న్వసియించుమా - తగ జీవించుమా ॥మేలు॥

- చెట్టి భానుమూర్తి

## 523 యువజనులు క్రీస్తునందు సంతోషించుట

రా -సారంగ (చాయ : పుట్టె నేసుడు నేడు) తా-ఝంపె

దేవాది దేవాత్మజా - మమ్ము- దీవించు ప్రభురాజా = దేవాదిదైవ మానుషాభవ్య - దేదీప్యగుణతేజా ॥దేవాది॥

1. చెదరిన నీ గొఱ్ఱెల - కదుపు - వెదుకవచ్చితివియ్యెల = సదయా హృదయాభ్యుదయా సాధు - జన నిత్య పరిపాలా ॥దేవాది॥
2. దురితాలవాలమునం బుట్టు - నరకీటముల మన్నా = కరుణారసమనిశము మాపై - విరcజల్లవే చల్లగా ॥దేవాది॥
3. నరకంబు నిధియొడ్డున - మేము - దిరుగుచు పడబోయిన = తఱి నీ వెఱిcగి త్వరగా మమ్ము - మరలించి నావన్నా ॥దేవాది॥
4. యేసు నీ దాసులము - నీకు - దోసిలి యొగ్గినాము = దోషా రోషా భ్యాసములను - దూరముc దొలcగించుము ॥దేవాది॥
5. ప్రాణేశ నీ సిలువc - జిందు - శోణితంపు విలువ = త్రాణకరము స్థిరము దాని - దర్శించుటే జీవము ॥దేవాది॥
6. బాలుర మజ్జులము - మమ్ము బాలింపవే నిత్యము = నీ లోపలి జాలి మాకు - నిజముగాc జూపించుము ॥దేవాది॥
7. ఆనందమగు నీ కృప - మేము - ధ్యానించుటకు నేర్పుమా = జ్ఞానోజ్వలము బలము శిశువుల - మైన మా కవి యిమ్ము ॥దేవాది॥

- పురుషోత్తము చౌదరి